


తరుగులేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి : హరీశ్ రావు

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




నా వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్రలు : స్వాతి మాలీవాల్

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 145 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 23 మే 2024

## తిరుమల శ్రీవారి సేవలో

# సిఎం రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఉదయం రేవంత్ రెడ్డి తన మనవడు శ్రీనుకి తలనీలాలు చెల్లించుకున్నారు. ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు.అయితే.. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి తిరుమలకు వచ్చిన రేవంత్ రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం రేవంత్‌రెడ్డి నిన్న సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట ఎయిర్‌పోర్టుకు కుటుంబసమేతంగా చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.రచనా అతిథిగృహం వద్ద సీఎం రేవంత్ రెడ్డికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. తన మనవడి పుట్టెంట్రుకులు స్వామి వారికి రేవంత్ కుటుంబ సభ్యులు సమర్పించారు. రాత్రికి తిరుమలలో రేవంత్ రెడ్డి బస చేశారు.ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా బాలాజీని దర్శించుకున్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## బోనస్ పేరుతో

# కాంగ్రెస్ మోసం..

### - బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బీజేపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి పంటకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే రూ.500 బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. రాష్ట్రంలో సన్న వరి తక్కువ మంది రైతులు వేస్తారన్నారు. యాసంగిలో 90 శాతం దొడ్డు రకం ధాన్యమే రైతులు పండిస్తారన్నారు. రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. ఇప్పుడేమో ఆగస్టు 15 లోగా చేస్తామని అంటున్నారని సీరియస్ అయ్యారు.

#### కేంద్రం సిద్ధం..

డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. చాలా తక్కువ మంది రైతులే సన్న వడ్లు పండిస్తారని తెలిపారు. దొడ్డు వడ్లను

వివరాలు 2లో



# అప్పుడేమో అన్ని వడ్లు..

# ఇప్పుడేమో కొన్ని వడ్లు..

■ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు : కేటీఆర్ ■ వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా.. ■ మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే.. ■ కాంగ్రెస్ మోసాలపై కేటీఆర్ ఫైర్

**నర్సంపేట,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రైతుభరోసా, రుణమాఫీ లాంటి హామీలను తుంగలో తొక్కి.. తాజాగా బోనస్‌పై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ – నల్లగొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.ఈ ప్రభుత్వం అలవిగానీ హామీలిచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదు అమలు చేశానని చెబుతున్నాడు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. ఫ్రీ బస్సులో ఆడోళ్లు కొట్టుకుంటున్నరు.. సీట్లు దొరకట్లేదని పురుషులు బాధపడుతున్నారు. ఫ్రీ బస్సు కూడా ఫెయిలైంది. ఇక క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తా అన్నాడు. నిన్న చావు కబురు చల్లగా చెప్పిండు. సన్న వడ్లకే బోనస్ ఇస్తడంట. అప్పుడేమో అన్ని వడ్లు. ఇప్పుడేమో కొన్ని వడ్లు అంటున్నారు. ఇదే మాట ఎలక్షన్లు ముందు చెప్పి ఉండాలి కదా..? 95 శాతం దొడ్డు బియ్యం పండిస్తున్నారు. సన్న వడ్లు పండించే 5 శాతం మందికి కూడా బోనస్ తీసుకోరు. ఎందుకంటే సన్న వడ్లకు ప్రయివేటు మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ. 2,500 నుంచి రూ. 3 వేల వరకు ధర ఉంది. కాబట్టి గవర్నమెంట్ ఇచ్చే బోనస్ వైపు ఎవరూ చూడరు. మోసం చేయడమే కాంగ్రెస్ పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఎన్నికలకు ముందు


వివరాలు 2లో

# టీఎస్ఆర్టీసీ పేరు

# టీజీఎస్ ఆర్టీసీగా మారింది..!

**హైదరాబాద్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చేసింది. కాంగ్రెప్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగగా.. ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది.ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిందని పేర్కొంది. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చడం జరిగిందని.. ఈ మేరకు అధికారిక ఎక్స్ ఖాతాలుగా మార్చినట్లు పేర్కొన్నారు. విలువైన సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను మార్చిన ఈ ఖాతాల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## బిఆర్ఎస్‌పై వ్యతిరేకత వల్లే కాంగ్రెస్ గెలిచింది: ఎంపి లక్ష్మణ్



**హైదరాబాద్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత వల్లే కాంగ్రెస్ గెలిచిందని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. అసాధ్యం కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శి ంచారు. బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఆత్మీయ సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ మీద జరిగిన అవినీతిపై ఎలాం టి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదాలతో కాలం వెళ్లదీస్తు న్నారని విమర్శించారు. గ్యారంటీలు, ఉచితాల పేరు మీద మనం కట్టిన పన్ను డబ్బులను వృథా చేస్తున్నారని అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ ఆయన ప్రశంసించారు. లాల్ చౌక్‌లో రాహుల్ గాంధీ, ప్రియా ంక గాంధీ స్వేచ్ఛగా తిరిగేలా మోదీ చేశారని లక్ష్మణ్ అన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చడానికి

## బీజేపీ నరకయాతన :

# ప్రియాంక



**గొడ్డా,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి వేయడానికి నరకయాతన పడుతోందని, గత పదేళ్లలో పార్లమెంట్, జ్యుడీషియరీ వంటి సంస్థలను నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ బుధవారం ఆరోపించారు. గొడ్డాలో ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎవరైతే వ్యతిరేకిస్తారో వారు బాధితులవుతున్నారని విమర్శించారు. “ వారు (బీజేపీ) మళ్లీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారు. రిజర్వేషన్లలో కోత విధిస్తారు.గత పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేసేశారు. ఇదివరకు పార్లమెంట్‌లో చట్టాల రూపకల్పనకు చర్చలు జరిగేవి. కానీ ఇప్పుడు విపక్షాలపై బీజేపీ నేతల దాడికే సమావేశాలు జరుగుతున్నాయి” అని ప్రియాంక వ్యాఖ్యానించారు. “ ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మోడీ బూటకపు కేసులపై కటకటాల వెనక్కు పంపారు. సోరెన్ భార్య కల్పన ఆడసింహంలా పోరాటం చేస్తోంది. ” అని ప్రియాంక పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం మాదిరి కాకుండా గిరిజన హక్కులను బలోపేతం చేయడమే కాంగ్రెస్ విధానాలని ఆమె తెలిపారు.

# జాతీయ భద్రతతో రాజీనా ?: అమిత్‌షా



## బోనస్ పేరుతో కాంగ్రెస్ మోసం..

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అన్ని రకాలుగా రాష్ట్ర రైతులకు అండగా ఉందన్నారు. రబీ కింద 75 లక్షల ధాన్యం సేకరించాలని ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు.

### రెండు పార్టీలది ఒకే తీరు..

గతంలో బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గాస్తున్నారన్నారు. నిన్న 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. ఇలాగే కొనసాగితే ధాన్యం కొనేందుకు మరో 2 నెలలు సమయం పడుతుందన్నారు. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు: సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్యలు తీరి సకాలంలో వర్షాలు కురిశాయన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించానని చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.ఏపీలో ఏర్పడబోయే ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండాలన్నారు.కాగా, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి పండితులు ఆశీర్వచనం చేశారు. తర్వాత సిఎంకు టిటిడి ఈవో ధర్మారెడ్డి తీర్థప్రసాదాలు అందించారు.

## కారులో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతి.. కొత్తగూడెం జిల్లాలో విషాదం

**మణుగూరు,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయిగూడెంలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి కన్నుమూసింది.వివరాల్లోకి వెళ్తే.. సాంబాయిగూడెంలో సాయి కుమార్, లిఖిత దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి కల్మిష అనే మూడేళ్ల కుమార్తె ఉంది. మంగళవారం సాయంత్రం లిఖిత నిద్రపోతున్న సమయంలో కల్మిష ఆడుకుంటూ ఇంటి బయటకు వెళ్లింది. తోటి పిల్లలతో ఆడుకుంటూ అక్కడే ఉన్న ఓ కారులోకి ఎక్కింది. ఆ సమయంలో కారు డోర్లు పడి లాక్ అయిపోయాయి. దీన్ని మిగతా పిల్లలు గమనించలేదు. కారులో లాక్ అయిన కల్మిష.. మిగతా పిల్లలను చూస్తూ ఏడుస్తూ ఉంది. కానీ బయటకు రాలేకపోయింది. ఈ క్రమంలోనే స్పృహ లేకుండా కారులోనే పడిపోయింది.సాయంత్రం సమయంలో గాలి దుమారం వస్తుండటంతో తన పాప కోసం లిఖిత బయటకు వచ్చింది. కానీ పాప కనిపించలేదు. దీంతో ఆందోళన చెంది చుట్టుపక్కల అంతా వెతికింది. ఇంతలో కారులో స్పృహ తప్పిన కల్మిష కనబడింది. కారు లాక్ తీసిన దంపతులు.. పాపను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు.



# అప్పుడేమో అన్ని వడ్లు.. ఇప్పుడేమో కొన్ని వడ్లు..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బాగుండే. ఇవాళ కరెంట్ కోతలు ఉన్నాయి. విత్తనాలు దొరకడం లేదు.. ఎరువులు లేవు. నాట్లు వేసేటప్పుడు పడాల్సిన రైతుబంధు ఓట్లు వేసేటప్పుడు పడుతున్నది. డిసెంబర్‌లో పడాల్సిన రైతు బంధు మేలో పడుతుంది.. ఇది కాంగ్రెస్ తీసుకొచ్చిన మహా మార్పు అని కేటీఆర్ విమర్శించారు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటల పాటు సాయంత్రం 4.30 నుంచి 9.30 దాకా కరెంట్ లేదు. ఐదు గంటలు కరెంట్ పోతే ఒక్క జనరేటర్ కూడా పని చేయలేదు. మరి నవజాత శిశువుల పరిస్థితి, ఐసీయూలో ఉన్న పేషెంట్ల పరిస్థితి ఏంటి..? ఇదేనా మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.ఖమ్మం - వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలి అని కేటీఆర్ కోరారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ - నల్లగొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది మీరే.. మీరు కూడా మళ్లీ మోసపోతారా..? లేదా మేల్కొని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి అవకాశం ఇస్తారా..? ఆలోచించుకోవాలి. బీఆర్ఎస్ తరపున రాకేశ్ రెడ్డికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో వంగపహాడ్‌లో జన్మించారు. బిట్స్ పిలానీలో చదివి గోల్డ్ మెడల్ సాధించారు. అమెరికాలో లక్షల జీతం వదిలేసుకుని పుట్టిన గడ్డకు సేవ చేయాలని సొంతగడ్డకు చేరుకున్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజాసేవ చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

### వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా..

తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా ఆలోచించండి. ఈ ఒక్క సీటుతో గవర్నమెంట్ రాదు.. పోదు. కానీ బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరపున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటది. 2 లక్షల ఉద్యోగాలు, నోటిఫికేషన్లు ఎక్కడా అని అడిగే హక్కు ఉంటది. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటది అని కేటీఆర్ పేర్కొన్నారు.

### మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే..

ఈ ఎన్నికల్లో మీరు రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే. నోటిఫికేషన్లు ఇవ్వకపోపోయిన పట్టభద్రులు ఓటేశారు అని ప్రభుత్వం అనుకుంటది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోయినా మాకు ఓటేశారు అనుకుంటారు. ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది. మళ్లీ వాళ్లకు ఓటేస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేయరా..? ఆలోచించండి. పదేండ్లలో తెలంగాణలో ఎంతో ప్రగతి సాధించాం. కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. ఐటీ ఎగుమతులు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

# తరుగులేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి : హరీశ్ రావు

**సిద్దిపేట,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట చిన్నకోడూరులోనిధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్ప డింది. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభు త్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్న కోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నరు. ఒకవేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికిమూడుకిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

### సన్నాల పేరుతో మోసం..

తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు.రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి , కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తానాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రులు కల్లాల్లో



తిరిగేవాళ్లు. ఇప్పుడు ఒక్క మంత్రి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయం తెలుసుకోవడానికి మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని డిమాండ్ చేశారు.

# జాతీయ భద్రతతో రాజీనా ?: అమిత్‌షా

**ఈస్ట్ మిడ్నాపూర్,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటు బ్యాంకు కోసం జాతీయ భద్రతతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీపడుతున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. ఆమె చొరబాటుదారులను రాష్ట్రం లోకి అనుమతించడం ద్వారా ఆ ప్రభావం రాష్ట్రం పైనే కాకుండా యావద్దేశంపై పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈస్ట్ మిడ్నాపూర్‌లోని కాంతిలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్‌షా మాట్లాడారు. రాష్ట్రం లోని 42 లోక్‌సభ సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుంటే తృణమూల్ కాంగ్రెస్‌కు బీటలు పడతాయని, తద్వారా మమతా బెనర్జీ పాలనను సాగనంపడానికి సంకేతమవుతుందని పేర్కొన్నారు. రామకృష్ణ మిషన్ , భారత్ సేవాశ్రమ సంఘానికి చెందిన కొందరు సన్యాసులు ఢిల్లీలో బీజేపీ నాయకుల ప్రభావంతో పనిచేస్తున్నారని మమతా బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా తోసి పుచ్చారు. సేవకు, నైతికతకు కట్టుబడిన సంస్థలను టీఎంసీ తన ఓటు బ్యాంకును కాపాడుకోడానికి బెదిరిస్తోందని విమర్శించారు. భారత్‌సేవాశ్రమ్ సంఘ లేకుంటే బంగ్లాదేశ్‌లో ఒక భాగం గానే పశ్చిమబెంగాల్ మిగిలి పోయేదని , ఆ వాస్తవం మమతా బెనర్జీకి తెలియక పోవచ్చని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో రాజకీయ హింస దాదాపు ప్రజాస్వామ్యాన్ని తుడిచిపెట్టేసిందని, పంచాయతీ ఎన్నికల్లో 200 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కాంతి ప్రజలు భయపడాల్సిన పనిలేదని, ఐదు విడతల పోలింగ్‌లో మమత గూండాలు ఏ ఒక్కరినీ టచ్ చేయలేక పోయారని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత కూడా పారామిలిటరీ కంపెనీలను ఇక్కడే ఉంచాలని తాను ఈసీకి విజ్ఞప్తి చేస్తామని అమిత్‌షా భరోసా ఇచ్చారు.



# నా వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్రలు : స్వాతి మాలీవాల్

**న్యూఢిల్లీ,మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆమ్ ఆద్మీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన సంఘటన రాజకీయంగా దుమారం రేపుతోంది. జ తన వ్యక్తిగత ఫోటోలు లీక్ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఎక్స్ వేదికగా స్వాతిమాలీవాల్ ఆరోపించారు. ఆప్ సీనియర్ నేత ఒకరు నిన్న తనకు కాల్ చేశారని , స్వాతిపై అభ్యంతరకర ఆరోపణలు చేయాలంటూ ఆప్ పార్టీ లోని ప్రతి ఒక్కరిపై ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. నాకు మద్దతుగా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని బెదిరిస్తున్నారని, నాకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించేందుకు కొందరిని ఏర్పాటు చేశారని తెలిసిందని ఆమె పేర్కొన్నారు.సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేసే బాధ్యతను ఇంకొందరికి అప్పగించారని, రిపోర్టర్లను కొట్టి నాపై నకిలీ స్టింగ్ ఆపరేషన్లు చేయించాలని చూస్తున్నారని స్వాతి ఆరోపించారు. నిందితుడు చాలా శక్తివంతమైన వ్యక్తి అని, పార్టీలో బడా నేతలు కూడా ఆయనకు భయపడతారని ఆరోపించారు. ఏదేమైనా తాను ఒంటరిగా న్యాయం కోసం పోరాడతానని స్పష్టం చేశారు. ఈ కేసులోఅరెస్టయిన బిభవ్‌ను ఢిల్లీ పోలీస్‌లు మంగళవారం ముంబై తీసుకెళ్లారు. అక్కడ అతడి ఐఫోన్ డేటాను రికవర్ చేసేందుకు నిపుణులు ప్రయత్నిస్తున్నారు. సీఎం నివాసం నుంచి పోలీస్‌లు స్వాధీనం చేసుకున్న నిందితుని ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సిసిటివి రికార్డులను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు.



# కేయూ ఇన్చార్జి నూతన విసి వాకాటి కరుణకు శుభాకాంక్షలు: పార్ట్ టైం అధ్యాపకులు

**- పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**హనుమకొండ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీకి ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా నియమించబడిన ఐఏఎస్ వాకాటి కరుణ కు పార్ట్ టైం అధ్యాపకుల బృందం హార్దిక శుభాకాంక్షలు తెలిపింది.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో వివిధ విభాగాలలో వారానికి 16 పీరియడ్ లతో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె బుధవారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకులు మాట్లాడుతూ.. కేయూ లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని, గతంలో హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన వాకాటి కరుణ కు పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు తెలుసు కాబట్టి ఇప్పుడు మీరే వైఛాన్సులర్ గా నియమించబడ్డారు. కాబట్టి మా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము. మీరు విసిగా చార్జ్ తీసుకున్న తర్వాత మేము మీ దగ్గరకు వచ్చి కలిసి మా సమస్యను మరొకసారి విన్న వించుతామని తెలియజేస్తున్నాం. గత 13 సంవత్సరాలుగా ఈ సమస్య నడుస్తూ ఉన్నదని, 2023 జనవరి 4వ తేదీన బి ఆర్కే భవన్ లో వాగాటి కరుణ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కేయూ విసి రిజిస్ట్రార్ నవీన్ మిట్టల్ పార్ట్ టైం సమస్యపై చర్చించారని, అందులో వీరికి న్యాయం చేయాలని మీరే సూచించారు కాబట్టి మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ మాధవి, డాక్టర్ వాణిదేవి, డాక్టర్ సృజన, డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నవీన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సదానందం, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ శ్యాం సుందరా చారి, డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రజని కుమార్, డాక్టర్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం..

**హనుమకొండ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీవవైవిధ్యాన్ని కాపాడుకుందాం..ప్రణాళికలో భాగస్వాములమవుదామని ప్రమాణం చేశారు. బుధవారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ జీవ వైవిధ్య మండలి, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక, వన సేవా సొసైటీ, ఇతర హరిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జీవవైవిధ్య పరిరక్షణ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం వ్యవహరించారు. ముఖ్యవక్త గా హాజరైన ప్రత్యేక ఆహ్వానితులు ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ, జలసాధన సమితి వ్యవస్థాపకులు దుశర్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. మన భూగ్రహంపైన మాత్రమే ఉన్న అద్భుత జీవవైవిధ్యాన్ని మనమే కాపాడి రాబోయే మన వారసత్వానికి అందించాల్సిన గురుతర బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ మహా నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖ్డే మాట్లాడుతు జీవవైవిధ్యమే మానవ మనుగడకు ఆధారం ఈ వైవిధ్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజ బాధ్యత అన్నారు. విజిలెన్స్ డిఎఫ్ఓ అధికారి నాగభూషణం మాట్లాడుతు మానవ మనుగడకు పర్యావరణమే ప్రాణాధారం అన్నారు. సదస్సు ప్రారంభానికి ముందు వివిధ సంస్థల ఆధ్వర్యంలో మొక్కలనునాటారు. ఇంద్రజాలికుడు జయకర్ స్నేక్ అవేర్నెస్ షో నిర్వహించడం జరిగింది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కల ప్రదర్శన–విక్రయం, ప్రకృతి మిత్ర, సేంద్రియ సాగు, పండ్లు సిరి ధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన విక్రయమేళా, ఈ వెహికల్స్ స్టాల్ లను ఏర్పాటు చేయడం జరిగింది. విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి, వాత్సవయ యస్. రాజు, పుల్లూరు సుధాకర్ వివిధ పర్యావరణ అంశాలపై జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులకు,పింగిలి కళాశాల విద్యార్థినులకు ,హరిత సంస్థల బాధ్యుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సైబర్ క్రైమ్ విజయకుమార్, డిఆర్ఓ వైవి గణేష్ , కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుభాష్, అడిషనల్ కమిషనర్ అనిసూర్ రషీద్ అహ్మద్ ,. మున్సిపల్ ఉద్యానవన అధికారి రమేష్, జీవ వైవిధ్య మండలి జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి లక్ష్మి ,పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్. జెవివి ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, డా .రాములు ,ఔల్స్ సంస్థ శ్యాంసుందర్ శర్మ, రాజకుమార్,నాగేశ్వరరావు, రవిబాబు, సుధాకర్ స్వామి, శ్రీనివాస్, శాంతారామ్, దామోదర్, నరేష్, మండల పరశురాములు, అనితారెడ్డి, విశ్రాంత అటవి అధికారులు దేవాచారి, విజయ కుమార్, ప్రకాష్ ,సారయ్య, పెండ్లి ఉపేందర్ రెడ్డి, పొన్నాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డి,హరీష్,సురేష్ గుప్త,సునీల్,కమలాకర్ స్వామి, డా.వెంకట రమణ మొదలగు పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలను మేమేన్టో, అనులేఖనంలతో ప్రత్యేకంగా గౌరవించారు.








# కరాటేలో ఎల్లో బెల్ట్‌ను సాధించిన విద్యార్థి

**- మొండ్రాయి గొల్లపల్లె గ్రామానికి చెందిన దాసరి హర్షిత్**

**సంగెం, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దాసరి హర్షిత్ కరాటేలో ఎల్లో బెల్ట్ ను సాధించారు. ఈ విద్యార్థి వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గొల్లపల్లె గ్రామానికి చెందిన దాసరి రవి కవిత దంపతుల కుమారుడు. బుధవారం రోజున ఉదయం హైదరాబాదులోని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ టెస్ట్ టోర్నీ నిర్వహించడం జరిగింది ఈ టోర్నల్లో విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన డి హర్షిత్ ఎల్లో సర్టిఫికెట్లు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ రవి చేతులమీదుగా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ జనరల్ సెక్రెటరీ అన్నెపు రాజేందర్ మాస్టర్ నారాయణ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షిత్ ను అభినందించారు.



# పట్టభద్రుల ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి


**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**




**వరంగల్ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపార బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్– ఖమ్మం–నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై ఉప ఎన్నికలు జరిగే జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించార శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 59 పోలింగ్ కేంద్రాలు, ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారుఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో సిపి అంబర్ కిషోర్ ఝా, ,రెవెన్యూ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, ట్రైని ఐపీఎస్ శుభం, కాలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశు యజమానులు అప్రమత్తంగా ఉండండి ?

**- తాగునీటి కొరకు బురద గుంతలోకి వెళ్లి చిక్కుకు పోతున్నాయి**



**తొర్రూర్ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రూపాయి రూపాయి పోగుచేసుకొని పాడి కొరకు గేదలనుకొని, వ్యవసాయం చేసుకునేందుకు కాడెద్దులును కొనుక్కొని జీవనం సాగించే రైతులు కొందరు. మూగజీవాలు కావడంతో మేతకు వెళ్ళిన ప్రాంతంలో దాహాన్ని తీర్చుకునేందుకు ఎదురుగా ఉన్న చెరువులో ,కుంటలు, బురద మడుగులో నీరు తాగేందుకు వెళ్లి కొన్ని ప్రాంతాలలో పశువులు బురదల ఇరుక్కుపోతున్నాయి. గేదెలకు బురద అంటీ ఎంతో సరదా కానీ అవి ప్రమాదాలలో చిక్కుకున్నాయని ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి వాటికి ఏర్పడుతుంది. పాదచారులు ఎవరైనా గమనించి గ్రామస్తులకు సమాచారాన్ని అందిస్తే తప్ప వాటిని కాపాడే వారు ఎవరు ఉండరు. మూగజీవాలుగాని మరి ఏ ఇతర ప్రాణి కూడా బురద గుంతలు కూరుకుపోయినప్పుడు కొందరు చూసి కూడా తమకేమీ పని అని ఎవరికి చెప్పకుండా వెళ్తారు. ఒక ప్రాణాన్ని కాపాడుదాం అని ఆలోచన చేయరు. ఏ గ్రామాలలో అయినా ఎవరికైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడితే స్థానికులకు ఎవరికైనా సమాచారాన్ని అందించి ఒక మూగ జీవి ప్రాణాలను కాపాడండి.

# తీన్మార్ మల్లన్ననీ అధిక మెజార్టీతో గెలిపించాలి

**- విద్యార్థి నాయకులు జరుపుల విజయ్ నాయక్**



**మరిపెడ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యావంతులు మేధావులు అన్ని వర్గాల గ్రాడ్యుయేషన్ల సంపూర్ణ మద్దతు తెలుపుతూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈరోజు మరిపెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు గ్రాడ్యుయేషన్ విద్యార్థులు మీడియా సమావేశం, నిర్వహించి మండల కేంద్రంలో జరిగే తీన్మార్ మల్లన్న మీటింగ్ ను విజయవంతం చేసి ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పాల్గొని ప్రశ్నించే గొంతుకైనా తీన్మార్ మల్లన్న ను పెద్దల సభలో పంపించే విధంగా, కాంగ్రెస్‌తోనే సంపూర్ణ పరిపాలన జరుగుతుంది అది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా డోర్నకల్ ఎంఎల్ఏ డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు చెందుతూ గ్రాడ్యుయేషన్ విద్యారులకు రాబోయే నోటిఫికేషన్ లో ఉద్యోగాలు భర్తీ చేస్తారని ఈ ప్రెస్ మీట్ లో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జరుపుల విజయ్ నాయక్, రవీందర్ నాయక్,మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు బాణోత్ రమేష్ నాయక్ ,బోడ రవి నాయక్, అలవాల శ్రీనివాసరావు, బోడ శంకర్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మరిపెడ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**మరిపెడ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉదయం 9:30 గంటలకు మరిపెడ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మరియు జిల్లా అద్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ మాజీ కేంద్ర మంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్ మాలోతు నెహ్రూ నాయక్ ఖమ్మం – వరంగల్– నల్లగొండ ఎమెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఈ సమావేశానికి హాజరుకానున్నారు కావున మండలంలోని పట్టభద్రులు మరియు జిల్లా,మండల నాయకులు ,కార్యకర్తలు, అందరు అధిక సంఖ్యలో పాల్గొనగలరు అని ఒక ప్రకటనలో కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మహబాద్ జిల్లా సేవదాళ్ అధ్యక్షురాలు (జడ్పీటిసి అభ్యర్థి) ఇస్లావత్ పార్వతి**



**కురవి, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూ బాద్ జిల్లా సేవదాళ్ అధ్యక్షురాలు ఇస్లావత్ పార్వతి అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న ను పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడినట్టే ఈ ఎన్నికల్లో కూడా సైనికుడిల ప్రచారం నిర్వహించి తీన్మార్ మల్లన్న కు అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏ రోజు అయితే పేరు ప్రకటించినారో అదే రోజు తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అయిందని ధీమా ను వ్యక్తం చేస్తూ ఎన్నికలు ఏదైనా భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ఇస్లావత్ పార్వతి అన్నారు.

## పట్టభద్రుల ఉపఎన్నికల ప్రచారంలో నేడు మరిపెడకు హరీష్ రావు రాక

**- నేడు మధ్యాహ్నం 4:00 గంటలకు మాజీ మంత్రి హరీష్ రావు రాక - అధ్యక్షత వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**మరిపెడ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో భార్గవ ఫంక్షన్ హాల్‌లో పట్టభద్రుల సన్నాహక సమావేశం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ముఖ్య అతిథు లుగా పాల్గొనున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్‌రావు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొననున్నారు కావున ఈ సమావేశానికి డోర్నకల్ నియో జకవర్గంలోని అన్ని మండలాల నుండి పట్టభద్రులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరు బిఆర్ఎస్ కార్యకర్తలు పిలుపునిచ్చారు.

## నష్టపోయిన రైతును పరామర్శించిన ప్రభుత్వ విప్




**సిరోల్, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామంలో నిన్న సాయం కాలమున వచ్చిన విపరీత గాలి వానకు కరెంటు తీగలు తెగిపడటంతో విద్యుత్ షాక్‌కు గురై ఆరు పశువులు మరణించడం జరిగింది. ఈ విషయం తెలియడంతో డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్రు నాయక్ సందర్శించి రైతులకు పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు.


# ఈ ఓటు... పట్టు దక్కేది ఎవరికో?

**- సమర్థులకా ? మరి ఎవరికి ? - పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు**

**తొర్రూరు ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఏర్పడిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు మూడు పార్టీలు హెూరా హెూరీగా తమ అభ్యర్థుల కోసం గెలుపు దిశగా వెళ్లేందుకు పోటీ పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఎమ్మెల్సీ ఉప ఎన్నిక చేజిక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు మాదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ స్థానం నిలుపుకోవాలని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ క్షణ కాలాన్ని కూడా వృథా చేయకుండా ప్రతిరోజు జిల్లాల వారీగా తిరుగుతూ మాదే గెలుపు అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కేంద్రంలో ప్రభుత్వం బిజెపి ఉన్నందున ఎమ్మెల్సీ తో బోనీ కొట్టాలని పక్కా ప్రణాళికతో అభ్యర్థి గెలుపు. కోసం పోరా ఓరి పోరాడుతున్నారు టిఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయటంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

### ప్రచారం వేగవంతం పెంచిన పార్టీలు

ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి ,టిఆర్ఎస్, ప్రచారం వేగవంతం చేశారు ఉమ్మడి జిల్లాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ క్యాంపు కా ర్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ పట్టభద్రులైన ఓటర్లను కలుస్తూ తమ పార్టీల సింబల్ చూపించటం మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు కాంగ్రెస్ వైఫల్యాలపై టిఆర్ఎస్ ప్రచారం చేస్తుండగా నిరుద్యోగ సమస్య అస్త్రం గా చూయిస్తూ బిజ ెపి ప్రచారం కొనసాగిస్తుంది. బిజెపి టిఆర్ఎస్ లకు ఓటు వేస్తే పనులు ఏమీ కావని కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని గెలిపించాలని




ప్రచారం కొనసాగిస్తున్నారు ఈనెల 27వ తేదీ ఓటు హక్కు విని యోగించుకునే వారందరూ వారి అమూ ల్యమైన ఓటును ఎవరికి వేసి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే అని వారి గెలుపు అనంతరం ఎవరికి న్యాయం జరుగుతుందో అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించుకుందాం

**- శాసనమండలిలో కాంగ్రెస్ బలాన్ని పెంచాలని పరకాల ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్**



**సంగెం, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండల కేంద్రంలోని బుధవారం రోజున గౌడ కమ్యూనిటీ హాల్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ



సమావేశానికి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ఒప్పించాలో వివరిస్తూ కార్యకర్తలకు సూచనలు చేశారు.అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడు తూ....... రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడం ద్వారా ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ పట్టభద్రులను ఓటు అడగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని రాబోయే రోజులలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలోనూ, ఉద్యోగులకు పి ఆర్ సి ఇవ్వడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారు ఇప్పటికే గ్రహించారని తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఆశీస్సులతో గెలవడం ఖాయమని మెజార్టీ కోసమే సంగెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పోటీపడి పని చేయాలని ఆయన కోరారు. కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ....స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలిచిందని, రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆదరణ కోల్పోయాయని ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీ ఎండా నీ ఎదుగుతుందని నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉందని అదే నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ....... ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభలలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని ఈ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని నిరూపించుకోవాలని పనిచేసే వారికి తగిన గౌరవం గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి , 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి సాల్మన్, మండల,డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పట్టభద్రుల బూత్ ఇన్చార్జులు, గ్రామ, పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్‌లు రైతులకు అందుబాటులో ఉండాలి**



**ములుగు, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రతి కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ లు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు బుదవారం గోవిందరావు పేట మండలం




చల్వాయి గ్రామం లోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఉన్నాయా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అనే అంశాలను స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ ఒక్క రైతు కూడా అధైర్యపడవద్దని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ప్రతి కేంద్రం లో టర్పాలిన్ లు అందుబాటులో ఉండాలని ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచించారు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆ దిశగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బంది కలుగుతే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి డిసిఓ సర్దార్ సింగ్ గోవిందరావుపేట్ తహసిల్దార్ సృజన్ కుమార్ ఎంపీడీవో ఎంపీఓలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**- ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్**

**గీసుగొండ, మే 22 (పిసిడబ్ల్యు న్యూస్):** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాను సారము బుధవారం గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ గేలుపునకు పనిచేసిన అనుభవంతో ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి



పట్టభద్రుల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసేలా కృషిచేసి గీసుగొండ మండలం నుండి అధిక మెజార్టీ ఇచ్చి మన ఎమ్మెల్యే గౌరవాన్ని నిలపాలని కోరారు.కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, టీ పి సి సి కో ఆర్డినేటర్ గాదె దయాకర్,జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని అందుకే గత శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రజలు ఓడించాలని, పార్లమెంటు ఎన్నికలలో కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పట్టభద్రులు మేధావులు ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఉత్సాహంగా ఉండాలని ప్రతి ఓటర్ ను కలిసి వాస్తవాలు తెలియజేసి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా కృషి చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో.15,16వ డివిజన్లో అద్యక్షులు కొండేటి కోమురా రెడ్డి , దుపాకి సంతోష్ లు మండలం మహిళా అధ్యక్షురాలు కవిత మండల,డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పట్టభద్రుల బూత్ ఇన్చార్జులు, గ్రామ, పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ ఓటర్ల చూపు బీజేపీ అభ్యర్థి వైపు

**- మరిపెడ కేంద్రంలో గుజ్జుల ప్రేమన్న భారీ మెజారిటీ కోసం బీజేపీ శ్రేణుల ప్రచారం - బుల్లెట్ కృష్ణ నాయక్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు**

**మరిపెడ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు మరిపెడ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ్యాలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి భారీ మెజారిటీ కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో మోడీ ఆర్థిక శక్తిగా అవతరస్తున్న సందర్భంగా దేశ ప్రజలందరు బీజేపీ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారు రాష్ట్రలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు ఎక్కువ సమయం కూడా ఏర్పడదు కావున ప్రశ్నించే గోంత్తుక బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గ్రాడ్యుయేట్ పట్టభద్రులు గెలిపెంచుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ కోరారు ఓటర్ల స్పందన చూస్తే గుజ్జుల ప్రేమన్న భారీ మెజారిటీ ఖాయంగా కనిపిస్తుందని బుల్లెట్ కృష్ణ అన్నారు ఈ కార్యక్రమం మరిపెడ అధ్యక్షులు భూక్యా లింగం ప్రధాన కార్యదర్శులు జగన్ సురేష్ హుస్సేన్ బీజేపీ నాయకులు కె వి రమణ వెంకన్న బాబు సాగర్ పాల్గొన్నారు.



# వరంగల్ - ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి

**- శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**






**మహబూబాబాద్ జిల్లా, మే 22 (పిసిడబ్ల్యు న్యూస్):** బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తోపాటు, ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లు,ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ.డి.ఓ.సి వి.సి హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు.శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 600 పోలింగ్ కేంద్రాలు, మరో 5 ఆక్సిలరి పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 5 లక్షల బ్యాలెట్ పేపర్లు రాష్ట్రస్థాయి నుండి రావడం జరిగిందని, వాటన్నిటిని సంబంధిత జిల్లాలకు పంపించామని, పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేస్తున్నామని, 96 టేబుల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాషిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ విడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే 27 న ఉన్నందున, నిర్వహణకు ముందు,పోలింగ్ అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు, తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు లకి ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ ,మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజడ్పీ సీఈవో నర్మద ఫిషరీస్ ఏడి సురేష్, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, మరియు సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలి

**- కలెక్టర్ సీక్తా పట్నాయక్**



**హనుమకొండ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లలోని, అదేవిధంగా పరకాలలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతోపాటు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్దే గెలుపు

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**హనుమకొండ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలని,చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే.. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ, బిట్స్ పిలానీలో చదివిన విద్యాధికుడైన ఏనుగుల రాకేశ్ రెడ్డి కె మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్పి ఛైర్మన్,ఎంపీ అభ్యర్థి మారేపెల్లి సుధీర్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15 వేల పట్టభద్రులను బిఆర్ఎస్ శ్రేణులు వారిని ప్రత్యక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాన్ని గమనించాలని ఓటర్లను అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి క్లష్టర్ లో ఉన్న గ్రామాలకు ఆ గ్రామాల్లో ఉన్న వారిని భాద్యులను చేస్తూ ఇంచార్జిలను నియమించాలన్నారు. ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని అన్నారు.



# ధాన్యం మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- తరుగు లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి**

**ములుగు, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**రైతుల నుంచి ఎలాంటి తరుగు లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామ సమీపంలోని ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీ ధాన్యం మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిల్లులోని ధాన్యం దిగుమతులు ఎగుమతులు సంబంధించిన రికార్డ్స్ పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియ జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు వచ్చే ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, ఎలాంటి తరుగు విధించకుండా, రైతులకు



వెంటనే డబ్బులు చెల్లించాలని, రైతులకు ఇబ్బందులు గురి చేసిన , నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యానికి సంబంధించి ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. మిల్లు యాజమాన్యం రైతులకు కట్టింగ్ తో దిగుమతి చేసుకుంటున్నారా, ఇతర ఇబ్బందులకు గురి చేస్తున్నారా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా మిల్లు నుంచి రైతులతో ఫోన్లో సంభాషించి అన్ని వివరాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ బి. రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, గోవిందరావుపేట తహశీల్దారు సుజన్ కుమార్, ఎంపీడీవో, ఎంపీఓలు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక
గురువారం 23 మే 2024

## రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిట్యాల, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా పర్యటించారు.కైలాపూర్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ పారా బాయిల్డ్ రైస్ మిల్లుకు చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, రేగొండ మండలాల్లోని 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఓపిఎంఎస్ ద్వారా కేటాయింపులు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 4వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ మిల్లుకు రవాణా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి రోజు మిల్లులో 58 టన్నులు బియ్యం వస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం సి.ఎం.ఆర్ ఇంకా 200 మెట్రిక్ టన్నులు పూర్తి కావాల్సి ఉందని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి దాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత, తేమ శాతం పాటించాలని 17 శాతం కంటే అధికంగా తేమ శాతం ఉంటే బియ్యం తక్కువ వస్తాయని తక్కువ ధరకు దాన్యం విక్రహించొద్దని సూచించారు. ఈ వర్షాకాలపు పంట నుండి రైతు బీమా ద్వారా పంట నష్టం వాటిల్లితే ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**నడికూడా, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన నడికూడ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొట్ల శ్రీను-శృతి కుమార్తె చి..వైష్ణవి నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరు అయ్యి చిన్నారిని ఆశీర్వదించిన పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్రమం లో నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధానకార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి,నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా

**చిట్యాల, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా 2.50 లక్షలతో పాశిగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను, లక్ష్మీపురం తండాలో 2.25 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించిన ఆయన పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. పాఠశాల అవరణను ఉపాధి హామీ పథకం పనులు చేపట్టి మట్టితో నింపాలని అన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా వాషింగ్ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. పనులు వేగంగా జరగాలని పాఠశాల పునః ప్రారంభం నాటికి అన్ని పనులను పూర్తి చేసి పాఠశాలలను ఆహ్లాదకరంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీలత ఎంపీఓ రామకృష్ణ, పిఆర్ డిఈ వెంకటేశ్వర్లు, విఓ అధ్యక్షురాలు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం ఆసుపత్రిలో మంగళవారం విద్యుత్ అంతరాయం

**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**వరంగల్ ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం ఎంజెఎం ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రిలో ఉన్న అన్ని జనరేటర్లు, అనుసంధానంలో ఉన్న వార్డ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయంకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం జరిగిన సమయంలో ఎలాంటి వైద్య చికిత్స లను ఆపడం జరగలేదని సూపరింటెండెంట్ తెలిపారు. మంగళ వారం సాయంత్రం 6.15 గంటలకు ఆసుపత్రిలో విద్యుత్ సరఫ రాల్లో అంతరాయం ఏర్పడగా ఎన్పీడీసీఎల్ అధికారులను సంప్రది ంచగా తక్షణమే వారు స్పందించి విద్యుత్ జంపర్లు సరిచేసి అదే రోజు రాత్రి 8.45 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం



చడం జరిగిందని, దయాలసిస్ విభాగానికి తప్ప ఎమర్జెన్సీ వార్డు లతో సహా అన్ని వార్డ్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని, దయాలసిస్ వార్డులో రిపేర్ లో ఉన్న జనరేటర్ ను మరమ్మత్తులు చేయడం జరిగిందని, సూపరింటెండెంట్ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై, ఎంజీఎంలోని అన్ని జనరేటర్లు ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్ లు సక్రమంగా పనిచేసే విధంగా వివరాత్మక నివేదిక అందించాలని ఎన్పీడీసీఎల్ లను కోరడం జరిగింద న్నారు. దయాలసిస్విభాగానికి సంబంధించిన జనరేటర్ పనిచే యక పోవడంపై సంజయ్ సమర్పించాల్సిందిగా ఎంజిఎం సూపర్డె ంట్ను ఆదేశించారు. ఆడిట్ రిపోర్ట్ ప్రకారం భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రమం తప్పకుండా మెంటేనేన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆన్నారు. ఎంజీఎం ఇన్చార్జ్ సూపర్డెంట్ రామ్ కుమార్ రెడ్డి, ఎంపీడీసీఎల్ ఎస్ ఈ మధు సూదన్ రావు డిఈ మల్లికార్జున్ ఏ డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంజీ ఎం ఆర్ఎంఓలు సంబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత 75 క్వింటాల నల్ల బెల్లం, 15 బస్తాల పట్టిక పట్టివేత

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, కురవి ఎస్ఐ గోపి**

**కురవి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో బుధవారం ఉదయం 6:30 గంటల సమయం లో నమ్మదగిన సమాచారం పై సీసీఎస్ ఇన్ స్పెక్టర్ చంద్రమౌళి, కురవి ఎస్ఐ గోపి, సిబ్బందితో కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా, మరిపెడ వైపు నుండి కురవి వైపుకు వస్తున్న లారీ నెంబర్ ఎ పి 36%౮%4536 గల దాని డ్రైవరు అతివేగంగా, అనుమానా స్పదంగా నడపకుంటూ వస్తుండగా లారీని ఆపి తనిఖీ చేసారు. ముగ్గురు వ్యక్తులు ఉన్న ఆ..లారీలో తెలంగాణ ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం 150 బస్తాలు ( 75 క్వింటాళ్లు), 15 బస్తాల పటిక (7.5 క్వింటాళ్లు) ఉండడంతో స్వాధీనం చేసుకొన్నారు. ఐదుగురి పై కేసు



నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది. వీటి మొత్తం విలువ 6,75,000/- ఉంటుంది. స్వాధీనం చేసుకున్న నల్ల బెల్లం చిత్తూరు నుండి కురవి కి తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. అరెస్టు అయిన వారి వివరాలకు వెలితే గుగులోత్ అశోక్ (తండ్రి) కాలు, వయస్సు 28 సం"లు, కులం: లంబాడ, వృత్తి: వ్యవసాయం,రేకుల తండా, కురవి (ఇప్ప టి వరకు 6 కేసులు నమోదు అయినవి), మాలోత్ వెంకటేష్, (తండ్రి) భావ్ సింగ్, వయసు 30 సం"లు, కులం: లంబాడ, వృత్తి: వ్యవసాయం, లింగ్య తండా (బలపాల) కురవి మండలం (పాతది ఒక కేసు ఉన్నది), మారపల్లి విద్యాసాగర్ (తండ్రి) రామ స్వామి, వయస్సు 38 సం"లు, కులం: మాదిగ, వృత్తి: లారీ ఓనర్/డ్రైవర్, మందమర్రి, మంచిర్యాల. ప్రస్తుతం గోదావరి ఖని, న్యూ అశోక టాకీస్ దగ్గర నివాసం.భారీ మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్న నేరస్తులను పట్టుకున్న సిసిఎస్ ఇన్ స్పెక్టర్ చంద్రమౌళి, కురవి ఎస్ఐగోపి సిబ్బంది బాలు, రామకృష్ణ, దిలీప్ నాయక్ లను మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

# పైసా లేని.. పంచాయతీలు!

**- సమస్యల వలయంలో గ్రామ పంచాయతీ..!**
**- అధ్వాన్నంగా మారిన గ్రామపంచాయతీ దుస్థితి**
**- ఆందోళనలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు**




**నడికూడ, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీలు నిధుల సమస్యతో కొట్టు మిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు. ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బుల్లేని దుస్థితి ఏర్పడింది. పంచాయతీ భవనాల కరెంట్ బిల్లులు కట్టడానికి కూడా నిధుల్లేవని గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతున్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్సీ) నిధులను సక్రమంగా పంపిణీ చేయక పోవడంతో గ్రామ పంచాయతీల్లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. నడికూడ మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఎస్ఎఫ్సీ కింద ప్రతి నెలా నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. 2022 ఆగస్టు వరకు పంచాయతీల ఖాతాల్లో నిధులు జమచేసిన రాష్ట్ర సర్కారు%౫%ఆ తర్వాత పెండింగ్ పెడుతూ వస్తోంది. దీంతో, మొత్తంగా గ్రామ పంచాయతీలకు ఎస్ఎస్పీ నిధులు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడం, ఇతర ఆదాయ వనరుల్లేక పోవడంతో గ్రామాల్లో కనీస సమస్యలను కూడా పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయిందని సంబంధిత విభాగాలు చెబుతున్నాయి.పాలకవర్గాల ఎన్నిక తర్వాతే నిధులు. గ్రామ పంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదలచేయక పోయినా పాలకవర్గాలు ఉన్నపుడు సర్పంచులు ఏదో విధంగా డబ్బులు సర్దుబాటు చేసి పనులు ఆగకుండా చూసే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సర్పంచుల పదవీకాలం గ్రామ పంచాయతీ భవనం పూర్తి కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన ప్రారభమైంది. కొన్ని చోట్ల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పనులు నిలిచిపోకుండా ఉండేందుకు డబ్బులు సర్దుబాటు చేసినప్పటికీ.. నెలల తరబడి పంచాయతీలను ఎలా నిర్వహించాలన్న దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో రావని, మళ్లీ పంచాయతీల పాలక వర్గాలను ఎన్నుకొన్న తర్వాతే కేంద్రం నిధులు వస్తాయని పంచా యతీరాజ్ శాఖకు చెందిన అధికారి ఒకరు తెలిపారు. గతంలో ఎస్ ఎఫ్సి. నిధులు రాకున్నా.. కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలకవర్గాలు గ్రామ పంచాయతీలను నెట్టుకువచ్చాయి. రాష్ట్ర కేంద్ర ఫైనాన్స్ నుంచి వచ్చేగ్రాంట్లపైనే ఆధారపడాల్సి ఉంటుంది. గ్రామంలో ఒక్కో వ్యక్తికి రూ. 162 చొప్పున సెంట్రల్, స్టేట్, ఫైనాన్స్ ల నిధులు కేటాయిస్తాయి. ఆయా గ్రామాలలోని జనాభా లెక్కన గ్రాంట్ ను విడుదల చేస్తుంటారు. కాగా స్టేట్ ఫైనాన్స్ నుంచి వచ్చే నిధులను ప్రభుత్వం నిలిపివేయడంతో గ్రామ పంచాయతీలలో పనులు చేయించడం కార్యదర్శులకు ఇబ్బందిగా మారింది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంటు 3 నెలలకోసారి వస్తుండటంతో గ్రామ పంచాయతీకి చెందిన కరెంట్ బిల్లు గుదిబండలా తయారవుతోంది. సంబంధిత గ్రాంట్ రూపాయలు కరెంట్ బిల్లుకే పోతుంది. దీంతో కార్యదర్శులు చేసేదిలేక ఇతర ఖర్చులకు అప్పులు చేసి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఇక సిబ్బంది విషయానికి వస్తే సకాలంలో వారికి వేతనాలు చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిశుభ్రతల అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర అంతా కాదు. అస్సలు చాలి. చాలని వేతనంతో గ్రామానికి సేవలు చేస్తున్న సిబ్బందికి నెల నెలా చెల్లించకపోవడం వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు కొన్ని నెలలుగా విడుదలకాని గ్రాంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వెంటనే విడుదలచేసి పంచాయతీల నిర్వహణలో కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలి. అప్పుడే కొంతవరకు ప్రభుత్వం వారిపై ఉన్న భారాన్ని తగ్గించినట్లవుతుంది. వేతనాల కోసం జీపి కార్మికుల ఒత్తిడి గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక కొన్నిచోట్ల సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా కార్మికులు పనులు సక్రమ ంగా చేయడం లేదు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒక మల్టీపర్పస్ కార్మికుడిని నియమించే అవకాశం కల్పించింది. వీరు విద్యుత్ లైట్లు, పారిశుద్ధం, మురుగు కాల్వల్లో పూడిక తొలగింపు, చెత్త ట్రాక్టర్ నడిపించడం, మంచినీటి సరఫరా వంటి పనులు చేయాల్సి ఉంటుంది. వీరికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఇక మేజర్ పంచాయతీల్లో అవసరమైనంత సంఖ్యలో పారిశుధ్య సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కూలీలను నియమించుకుంటే.. వారికి డబ్బులు చెల్లించడం కష్టంగా ఉంటోందని, ఇప్పటికే బకాయి వేతనాల కోసం కార్మికులు తమపై ఒత్తిడి తెస్తున్నారన్నారు.

# చరిత్ర సృష్టించిన శ్రేయస్ అయ్యర్



ఐపీఎల్‌లో కేకేఆర్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించారు. మంగళవారం సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన క్వాలిఫైయర్ 1లో ఘన విజయం సాధించిన కోల్ కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ లో ఫైనల్ కు దూసుకెళ్లింది. దీంతో ఐపీఎల్ చరిత్రలో రెండు జట్లను ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్‌గా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. 2020లోనూ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఫైనల్ చేర్చాడు అయ్యర్. ఇప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఇప్పటివరకు ఈ అరుదైన ఘనతను అయ్యర్ మాత్రమే సాధించాడు. మరే కెప్టెన్ రెండు జట్లను ఫైనల్‌కు చేర్చలేదు. కాగా, మ్యాచ్ విషయాని వస్తే.. అహ్మదాబాద్ వేదికగా జరిగిన తొలి క్వాలిఫయర్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 19.3 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (0), అభిషేక్ శర్మ (3), నితీష్ రెడ్డి(9), షాబాజ్ అహ్మద్ (0)లు విఫలమయ్యారు. అయితే రాహుల్ త్రిపాఠి (55), హెన్రిచ్ క్లాసెన్ (32) జట్టును ఆదుకున్నారు. చివర్లో కెప్టెన్ కమిన్స్ (30) మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. కోల్ కతా బౌలర్లలో స్టార్క్ మూడు, చక్రవర్తి రెండు వికెట్లు తీశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 13.4 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (23), నరైన్ (21) ధాటిగా ఆడారు. ఇక వెంకటేష్ అయ్యర్ 51(నాటౌట్), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 58(నాటౌట్)లు అర్ధ శతకాలతో చెలరేగి జట్టుకు భారీ విజయాన్ని అందించారు.

## ఆర్సీబీ ప్రాక్టీస్ సెషన్ రద్దు.. అసలు కారణమిదే..!



ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో సంచనాలు సృష్టిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కీలక పోరుకు సిద్ధమైంది. చావోరే వోలాంటి ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తో డూప్లెసిస్ బృందం తలపడనుంది. అయితే.. ఈ మ్యాచ్‌కు ముందు ఆర్సీబీ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకోవడంపై మీడియాలో అసత్య కథనాలు ప్రచారమయ్యాయి. బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ భద్రతకు ముప్పు ఉందనే కారణంతో ఆటగాళ్లంతా ప్రాక్టీస్ సెషన్ మానేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. బెంగళూరు టీమ్ మీడియా కాన్ఫరెన్స్‌తో పాటు ప్రాక్టీస్ సెషన్ రద్దుకు అహ్మదాబాద్ ఎండనే కారణమని తెలిసింది. దాంతో, అభిమానులు హమ్మయ్యా అని ఊపిరిపీల్చుకున్నారు.

## ఐదేండ్ల నిరీక్షణకు తెర.. నాగాల్‌కు వింబుల్డన్ మెయిన్ డ్రా



భారత టెన్నిస్ యువకెరటం సుమిత్ నగాల్ కెరీర్‌లో మరో ఘనత సాధించాడు. ప్రస్తుతం ఫ్రెంచ్ ఓపెన్‌కు సిద్ధమవుతున్న అతడు పురుషుల సింగిల్స్‌లో వింబుల్డన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. గడిచిన ఐదేండ్లలో ఈ గ్రాండ్‌స్లామ్ మెయిన్ డ్రాకు క్వాలిఫై అయిన తొలి భారతీయుడిగా నగాల్ చరిత్ర సృష్టించాడు. నగాల్ కంటే ముందు ప్రజ్నేష్ గున్నేశ్వరన్ 2019 లో వింబుల్డన్ టోర్నీకి అర్హత సాధించాడు. అయితే.. కెనడాకు చెందిన మిలొస్ రౌనిక్ చేతిలో 6-7, 6-2, 2-6తో ఓడిపోయాడు. ఆ తర్వాత పలువురు ఎంతో ప్రయత్నించినా విజయం సాధించలేదు. గత ఏడాది కాలంగా అద్భుత విజయాలతో వార్తల్లో నిలుస్తున్న నగాల్ ఐదేండ్ల నిరీక్షణకు తెరదించాడు. వింబుల్డన్ టోర్నీ జూలై 1 నుంచి ప్రారంభం కానుంది.

## మలేషియా మాస్టర్స్ సెకండ్ రౌండ్‌లోకి పీవీ సింధు



**కౌలాలంపూర్:** ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు మళ్లీ ఫామ్‌లోకి వచ్చేసింది. మలేషియా మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో ఆమె రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో స్కాట్‌ల్యాండ్‌కు చెందిన కిర్స్టీ గిల్మోర్‌పై వరుస సెట్లలో విజయం సాధించింది. వరల్డ్ నెంబర్ 15వ ర్యాంక్‌లో ఉన్న సింధు.. ఇటీవల జరిగిన ఉబర్ కప్, థాయిలాండ్ ఓపెన్ టోర్నీలను మిస్సైంది. అయితే మలేషియా మాస్టర్స్ ఫస్ట్ రౌండ్‌లో 21-17, 21-16 గేమ్‌లతో 22వ ర్యాంక్ గిల్మోర్‌ను ఓడించింది. కేవలం 46 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించేసింది. రెండో రౌండ్‌లో కొరియాకు చెందిన సిమ్ యు జిన్‌తో తలపడనున్నది.

## ఇంటి నేమ్‌ప్లేట్ మార్చేసిన సానియా మీర్జా.. ఎవరి పేరు యాడ్ చేసిందంటే..?



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఇటీవలే భర్త నుంచి విడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కుమారుడితో కలిసి ఒంటరిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో తన పాత జ్ఞాపకాలను ఒక్కొక్కటిగా చెరుపేసుకుంటూ లైఫ్‌ను కొత్తగా మొదలెట్టింది. ఇందులో భాగంగానే తాజాగా తన ఇంటి నేమ్ ప్లేట్‌ను కూడా మార్చేసింది. తన పేరు పక్కన కుమారుడు ఇజాన్ పేరు ఉండేలా 'సానియా ఇజాన్' అంటూ నేమ్ ప్లేట్‌ను తయారు చేయించుకుని ఇంటి ముందు తగిలించేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోను సానియా తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, దాయాదిదేశమైన పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరి వివాహం 2010లో హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. 2018లో ఈ దంపతులకు ఓ కుమారుడు (ఇజాన్) జన్మించాడు. అయితే, ఇటీవలే వీరు తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత షోయబ్ ముచ్చటగా మూడో పెళ్లి కూడా చేసుకున్నాడు. పాకిస్థాన్ ప్రముఖ సినీతారగా గుర్తింపు పొందిన సనా జావెద్‌ను ఈ ఏడాది జనవరిలో వివాహం చేసుకొని అందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇక సానియా మాత్రం కుమారుడితో ఒంటరిగానే ఉంటోంది.

## కోల్‌కతా కేక...

**- రాణించిన శ్రేయాస్, వెంకటేశ్ - చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్**


**- విజృంభించిన పేసర్ స్టార్క్**

**అహ్మదాబాద్:** లీగ్ దశలో 'నెంబర్‌వన్' ఆటతీరుతో అదరగొట్టిన కోల్‌కతా నైట్‌రైడర్స్ క్వాలిఫయర్-1లోనూ అదే జోరును ప్రదర్శించింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌తో వహ్వా.. అనిపించుకుంటూ సునాయాసంగా ఐపీఎల్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక, ఇప్పటిదాకా భారీస్కోర్లతో బెంబేలెత్తించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక మ్యాచ్‌లో చేతులెత్తేసింది. అత్యంత ఖరీదైన బౌలర్ మిచెల్ స్టార్క్ (3/34) ఆదిలోనే వెన్నువిరవడంతో రైజర్స్ కోలుకోలేకపోయింది. స్వల్ప ఛేదనను కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (24 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 58 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్ (28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 51 నాటౌట్) అజేయ అర్ధసెంచరీలతో ముగించారు. దీంతో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ 8 వికెట్లతో ఘనవిజయం సాధించింది. ఓడిన రైజర్స్ శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో ఆడి మరోసారి ఫైనల్ కోసం ప్రయత్నించనుంది. ముందుగా సన్‌రైజర్స్ 19.3 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. రాహుల్ త్రిపాఠి (35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 55), క్లాసెన్ (21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 32), కమిన్స్ (24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 30) రాణించారు. స్టార్క్‌కు 3, వరుణ్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో కోల్‌కతా 13.4 ఓవర్లలోనే 2 వికెట్లకు 164 రన్స్ చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా స్టార్క్ నిలిచాడు. **శ్రేయాస్, వెంకటేశ్ హాఫ్ సెంచరీలు:** స్వల్ప ఛేదనను కోల్‌కతా అలవోకగా ముగించింది. దీంతో పవర్‌ప్లేలో స్కోరు 63/1కి చేరింది. ఆ తర్వాత నరైన్‌ను కమిన్స్ అవుట్ చేసినా.. శ్రేయాస్ రాకతో కేకేఆర్ మరో వికెట్ కోల్పోకుండా ఆడింది. ఇద్దరూ స్వేచ్ఛగా ఆడేయడంతో 10వ ఓవర్‌లోనే స్కోరు 100 దాటింది. వెంకటేశ్ ఓ సిక్సర్‌తో 28 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. ఇక 13వ ఓవర్‌లో శ్రేయాస్ చెలరేగి వరుసగా 6,4,6,6తో 22 పరుగులు రాబట్టడమే కాకుండా 24 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేస్తూ మ్యాచ్‌ను ముగించాడు. ఈ జోడీ అజేయంగా మూడో వికెట్‌కు 97 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. **ఆదుకున్న త్రిపాఠి-క్లాసెన్:** సహజంగా సన్‌రైజర్స్ ముందుగా బ్యాటింగ్‌కు దిగితే బౌలర్లు చేష్టలుడిగిపోవాల్సిందే. కానీ ఈసారి వారి ఆటతీరు అంచనాలకు భిన్నంగా సాగింది. ఆది నుంచే పరుగుల వరద పారించే అలవాటున్న ఈ జట్టును కోల్‌కతా బౌలర్లు అద్భుతంగా కట్టడి చేశారు. పవర్‌ప్లేలోనే జట్టు కీలక నాలుగు వికెట్లు కోల్పోయింది. వన్‌డౌన్ బ్యాటర్ రాహుల్ త్రిపాఠి, క్లాసెన్ మాత్రమే ప్రభావం చూపారు. చివర్లో కమిన్స్ బ్యాట్ ఝుళిపించడంతో కాస్త పరువు కాపాడుకుంది. మిగతా బ్యాటర్లు మూకుమ్మడిగా విఫలమయ్యారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (0) వరుసగా రెండో మ్యాచ్‌లోనూ డకౌటయ్యాడు. తొలి ఓవర్ రెండో బంతికే స్టార్క్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఇక మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (3)ను రెండో ఓవర్‌లో వైభవ్ అవుట్ చేశాడు. మూడో ఓవర్‌లోనే త్రిపాఠి కూడా ఎల్బీ కావాల్సి ఉన్నా కేకేఆర్ రివ్యూకు వెళ్లకపోవడంతో బతికిపోయాడు. మరోవైపు నితీశ్ (9), షాబాజ్ (0)లను వరుస బంతుల్లో స్టార్క్ పెవిలియన్ చేర్చడంతో 39/4 స్కోరుతో రైజర్స్ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఈ దశలో త్రిపాఠి, క్లాసెన్ అడపాదడపా బౌండరీలతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. తొమ్మిదో ఓవర్‌లో త్రిపాఠి 4, క్లాసెన్ 6,4తో 18 పరుగులు వచ్చాయి. అటు త్రిపాఠి ఓ ఫోర్‌తో 29 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ 11వ ఓవర్‌లో క్లాసెన్‌ను స్పిన్నర్ వరుణ్ అవుట్ చేయడంతో ఐదో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత జట్టు ఒక్కసారిగా తడబడింది. 14వ ఓవర్‌లో సమద్ (16)తో సమన్వయలోపంతో త్రిపాఠి రనౌటవడం భారీస్కోరుపై ప్రభావం చూపింది. ఆ వెంటనే ఇంపాక్ట్ ప్లేయర్ సన్వీర్‌ను నరైన్ డకౌట్ చేశాడు. మిగతా వికెట్లు కూడా టపటపా పడడంతో 16 ఓవర్లలో జట్టు స్కోరు 126/9. ఈ స్థితిలో కెప్టెన్ కమిన్స్ ఎడాపెడా బౌండరీలతో బ్యాట్ ఝుళిపించాడు. స్టార్క్ ఓవర్‌లో వరుసగా 6,4తో ఆకట్టుకున్నాడు. అలాగే ఆఖరి వికెట్‌కు 33 పరుగులు జోడించి జట్టు స్కోరును 150 దాటించాడు. ఆఖరి ఓవర్‌లో కమిన్స్ వికెట్‌తో రస్సెల్ వీరి ఇన్నింగ్స్‌కు తెర దించాడు. **స్కోరుబోర్డు:** **సన్‌రైజర్స్:** హెడ్ (బి) స్టార్క్ 0, అభిషేక్ (సి) రస్సెల్ (బి) అరోరా 3, త్రిపాఠి (రనౌట్) 55, నితీశ్ (సి) గుర్బాజ్ (బి) స్టార్క్ 9, షాబాజ్ (బి) స్టార్క్ 0, క్లాసెన్ (సి) రింకూ (బి) వరుణ్ 32, సమద్ (సి) శ్రేయాస్ (బి) హర్షిత్ 16, సన్వీర్ (బి) నరైన్ 0, కమిన్స్ (సి) గుర్బాజ్ (బి) రస్సెల్ 30, భువనేశ్వర్ (ఎల్బీ) వరుణ్ 0, విజయకాంత్ (నాటౌట్) 7, ఎక్స్‌ట్రాలు: 7బీ మొత్తం: 19.3 ఓవర్లలో 159 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-0, 2-13, 3-39, 4-39, 5-101, 6-121, 7-121, 8-125, 9-126, 10-159బీ బౌలింగ్: స్టార్క్ 4-0-34-3, వైభవ్ 2-0-17-1, హర్షిత్ రాణా 4-0-27-1, నరైన్ 4-0-40-1, రస్సెల్ 1.3-0-15-1, వరుణ్ 4-0-26-2. **కోల్‌కతా:** గుర్బాజ్ (సి) విజయకాంత్ (బి) నటరాజన్ 23, నరైన్ (సి) విజయకాంత్ (బి) కమిన్స్ 21, వెంకటేశ్ అయ్యర్ (నాటౌట్) 51, శ్రేయాస్ (నాటౌట్) 58, ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 13.4 ఓవర్లలో 164/2బీ వికెట్ల పతనం: 1-44, 2-67బీ బౌలింగ్: భువనేశ్వర్ 3-0-28-0, కమిన్స్ 3-0-38-1, నటరాజన్ 3-0-22-1,విజయకాంత్2-0-22-0,హెడ్ 1.4-0-32-0, నితీశ్ 1-0-13-0.




## క్వాలిఫయర్ 1లో ఘోర ఓటమి.. సన్‌రైజర్స్ మేల్కొనేనా..?

ఐపీఎల్ పదిహేడో సీజన్ క్వాలిఫయర్ 1లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టిన హైదరాబాద్ జట్టు చెత్త ఆటతో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో చిత్తైంది. 160 పరుగుల చిన్నపాటి లక్ష్యాన్ని కోల్‌కతా మరో 38 బంతులుండగానే ఊదిపడేసింది. దాంతో, అసలు ఆడుతున్నది సన్‌రైజర్సేనా? అని అహ్మదాబాద్ స్టేడియంలో, టీవీల ముందు కూర్చున్న అభిమానులు ఆలోచనల్లో పడ్డారు. మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో కమిన్స్ సేన కోల్‌కతాపై ఓటమిని విశ్లేషించుకుంది. క్వాలిఫయర్ 1 పోరులో హైదరాబాద్ ఆటగాళ్లు క్రికెట్‌లో పాటించాల్సిన మూలాలు (బేసిక్స్)లను మర్చిపోయారని హెడ్‌కోచ్ డేనియల్ వెటోరీ అన్నాడు. 'పరిస్థితులను అర్థం చేసుకొని.. అందుకు తగ్గట్టు ఆడడం చాలా ముఖ్యం. ఒకటి రెండు బంతులు.. బుర్రలో తిరిగే ఆలోచనలు కొన్నిసార్లు జట్టను ఇబ్బందిలో పడేస్తాయి. అందుకని చిన్న చిన్న పొరపాట్లకు తావివ్వొద్దు.



# అస్వస్థతకు గురైన బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్..

## - అహ్మదాబాద్ ఆసుపత్రిలో చేరిక..!



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయన ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. హీట్ స్ట్రోక్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఐపీఎల్‌లో భాగంగా ఎలిమినేటర్ మ్యాచ్ మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య అహ్మా దాబాద్‌లో జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌ను చూసేందుకు అహ్మదాబాద్ చేరుకున్నారు. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరగా.. షారుక్ వడదెబ్బకు గురైనట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నా.. వైద్యుల పరిశీలనలో ఉన్నారు. ఆసుపత్రి చుట్టూ భారీ భద్రత కల్పించి నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. షారుక్ ఖాన్‌ను కేకేఆర్ సహ యజమాని, బాలీవుడ్ నటి జూహీ చావ్లా ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. అయితే, దీనిపై ఆసుపత్రి అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియా సంస్థ నివేదించింది. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స హ యజమాని అయిన షారుక్ ఖాన్ జట్టు ఫైనల్‌లోకి ప్రవేశించడంతో విజయోత్సవాలు జరుపుకు న్నారు. పిల్లలు సుహానాఖాన్, అబ్‌రామ్‌తో కలిసి పాల్గొన్నారు. సెలబ్రెషన్‌కు సంబంధించిన ఫొటోల ను ఇన్‌స్టా వేదికగా కేకేఆర్ అభిమానులతో పంచుకున్నది. మా లక్కీ చార్మ్.. మా కింగ్ ఖాన్ అంటూ పోస్టు పెట్టింది.

# కాజల్ అగర్వాల్ సత్యభామకు సపోర్ట్‌గా నందమూరి బాలకృష్ణ



టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం సత్యభామ. 60గా వస్తోన్న ఈ చిత్రాన్ని సుమన్ చిక్కాలా డైరెక్ట్ చేస్తున్నాడు. మే 31న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో కాజల్ అండ్ టీం ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉంది. కాగా విడుదలకు వారం రోజుల ముందు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు ప్లాన్ చేశారు మేకర్స్. ఈవెంట్‌కు నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. మే 24న హైదరాబాద్‌లోని ఐటీసీ కోహి నూర్‌లో సాయంత్రం 6 :30 గంటల నుంచి ఈవెంట్ షురూ కానుంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకె క్కుతున్న ఈ చిత్రాన్ని శశి కిరణ్ టిక్కా తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తు న్న విజు వల్స్‌తో డిజైన్ చేసిన వీడియో లాంఛ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కాజల్ కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు డైరె క్టర్. కాజల్ అగర్వాల్-బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చిన భగవంత్ కేసరి మంచి హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

# మోదీ బయోపిక్‌లో సత్యరాజ్.. రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చిన కట్టప్ప



తమిళ సీనియర్ నటుడు బాహుబలి ఫేమ్ కట్టప్ప సత్యరాజ్ పొలిటికల్ బయోపిక్ చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై ఓ బయోపిక్ రాబోతుండగా.. ఈ బయోపిక్‌లో సత్యరాజ్ మోదీ పాత్ర పోషించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై సత్యరాజ్ తాజాగా క్లారిటీ ఇచ్చాడు. నరేంద్ర మోదీ బయోపిక్‌లో నేను నటించనున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధం. ఇటువంటి అబద్ధపు వార్తలు నమ్మకండి. నేను పెరియార్ వాదిని. భారతీయ సామాజిక కార్యకర్త , 'ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియార్‌ను ఆరాధించే నేను మోదీ బయోపిక్‌లో నటిస్తారని ఎలా అనుకున్నారు అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు.

# బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌ని కలిసిన మనీషా కోయిరాల.. ఫొటోలు షేర్ చేసిన నటి

బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్‌ను బాలీవుడ్ స్టార్ నటి మనీషా కోయిరాల కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను నటి ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. యూకే - నేపాల్ బంధానికి 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని నివాసమైన 10 డౌనింగ్ స్ట్రీట్ లో ప్రత్యేక వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మనీషా కోయిరాల నేపాల్ తరపున హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను నటి షేర్ చేస్తూ.. ఈ వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో గౌరవంగా ఉందన్నారు. నేపాల్ గురించి బ్రిటన్ ప్రధాని ఎంతో అభిమానంగా మాట్లాడటం తనకు చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు ట్రెక్కింగ్‌కు రావాలని పీఎం, ఆయన కుటుంబాన్ని ఆహ్వానించినట్లు మనీషా కోయిరాల తన పోస్ట్‌లో వెల్లడించారు. కాగా, కొన్నేళ్ల విరామం తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి'లో మనీషా కోయిరాల కనిపించారు. ఈ సినిమాలో మల్లికాజాన్ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆమెతోపాటు సొనాక్షి సిన్హా, రిచా చద్ధా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్, అదితిరావ్ హైదరి, తదితరులు కీలపాత్రలు పోషించారు.






# బేబమ్మ.. నెమ్మదిగా ఓపెన్ అవుతోందిగా..!

ఒకే ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన బేబమ్మ ఉరఫ్ కృతిశెట్టి మొత్తానికి నెమ్మది నెమ్మదిగా అందాల గేట్ల తాళం తీస్తోంది. ఉప్పెన చిత్రంతో తెలుగులో వారియర్, మాచర్ల నియోజకవర్గం, శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి వరుస సినిమాలతో దూసుకుపోయింది. ఈ క్రమంలో వరుస ఫెయిల్యూర్స్ రావడంతో అమ్మడి కేరీర్ సమస్యల్లో పడింది. దీంతో అ చిన్నది తర్వాతి నుంచి తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. కానీ అవకాశాలు మాత్రం అశించినంతంగా తలుపు తట్టడం లేదు. అదే సమయంలో శ్రీలీల తెలుగు ఇండస్ట్రీలోకి దూసుకురావడంతో కృతిశెట్టి( కి గడ్డు పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో పక్క ఇండస్ట్రీలపై దృష్టి పెట్టిన ఈ అమ్మడు మలయాళంలో ఓ చిత్రం, తమిళంలో ఓ రెండు చిత్రాలకు సైన్ చేసింది. తెలుగులో శర్వానంద్‌కు జంటగా మనమే అనే ఒకే ఒక సినిమాలో మాత్రమే నటిస్తోంది. దీంతో ఇప్పటివరకు గ్లామర్ ప్రదర్శణలకు దూరంగా ఉంటూ వచ్చిన ఈ సుందరి ఇప్పుడు అందాల ప్రదర్శణకు రెడీ అయినట్లు తాజాగా కృతిశెట్టి ఫొటోషూట్లను చేస్తే ఇట్టే అర్ధమవుతోంది.

# పడవలో నాగచైతన్య.. ట్రెండింగ్‌లో తండేల్ నయా స్టిల్



అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తండేల్. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో 23 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ యాక్టర్ నాగచైతన్య హీరోగా నటిస్తుండగా.. కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి ఏదో ఒక అప్‌డేట్ బయటకు రిలీజ్ చేస్తూ మూవీ లవర్స్, అభిమానుల్లో జోష్ నింపుతోంది చైతూ టీం. తాజాగా చైతూ తండేల్ షూటింగ్ లొకేషన్ స్టిల్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. నాగచైతన్య ఫిషర్‌మెన్ అవతార్‌లో పడవపై నిలబడి తాడు చుడుతున్న లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. చైతూను ఇదివరకెన్నడూ కనిపించని విధంగా సిల్వర్ స్క్రీన్‌పై చూడబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తండేల్ తెరకెక్కుతుండగా.. గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తుండగా.. సాయిపల్లవి సత్య పాత్రలో అందరినీ ఇంప్రెస్ చేయబోతున్న ఇంట్రడక్షన్ వీడియో చెప్పకనే చెబుతోంది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుందని టాలీవుడ్ సర్కిల్ సమాచారం.